# Visit of Smt. MeenakashiLekhi, Minister of State for External Affairs to Greece (January 30-31, 2023)

February 01, 2023

# గ్రీస్‌లో విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీమతి మీనాక్షీ లేఖి పర్యటన (జనవరి 30-31, 2023)

ఫిబ్రవరి 01, 2023

విదేశీ వ్యవహారాలు మరియు సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి (ఎంవోఎస్) శ్రీమతి మీనాక్షి లేఖి 2023 జనవరి 30-31 తేదీల్లో గ్రీస్‌లో పర్యటించారు.

ఈ పర్యటన సందర్భంగా గ్రీస్ ఉప ప్రధాని గౌరవనీయ శ్రీ పనజియోటిస్ పిక్రామెనోస్‌తో ఎంవోఎస్ భేటీ అయ్యారు. అలాగే గ్రీస్ విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ నికోస్ డెండియాస్‌తో కూడా ఆమె సమావేశమయ్యారు.

విదేశీ వ్యవహారాల శాఖ ఉప మంత్రి, గ్రీక్ డయాస్పోరా మరియు పబ్లిక్ డిప్లమసీ ఇంఛార్జ్ గౌరవనీయ శ్రీ ఆండ్రియాస్ కాట్సనియోటిస్ మరియు గ్రీస్ సాంస్కృతిక, క్రీడా శాఖ మంత్రి గౌరవనీయ Ms. లీనా జి. మెండోనీతో ఎంవోఎస్ విస్తృతంగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. వాణిజ్యం & ఎకానమీ, సంస్కృతి & కళలు, ప్రజా సంబంధాలు మరియు వలసలు & మొబిలిటీ వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు.

జనవరి 30న మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎంవోఎస్ పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు. భారతీయులు మరియు వ్యాపార వర్గాల కమ్యూనిటీ, భారత మిత్రులు మరియు ఇండాలజిస్టులతో ఆమె సమావేశమయ్యారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' వేడుకల సందర్భంగా ప్రత్యేక యోగా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రీక్ సంగీతకారుడు, పరిశోధకుడు శ్రీ కాంస్టాన్‌టినోస్ కలైట్జిస్ రాసిన 'ఇండియన్ మ్యూజిక్' పుస్తకాన్ని కూడా ఎంవోఎస్ ఆవిష్కరించారు.

గ్రీస్‌లో ఎంవోఎస్ పర్యటనతో భారత్, గ్రీస్ మధ్య గల పటిష్ట సంబంధాలు మరింత పురోగమించేందుకు ఊతమిచ్చాయి. అలాగే రెండు దేశాల మధ్య సహకారానికి సంబంధించి కొత్త ఆలోచనలు మరియు కొత్త మార్గాలను పంచుకునేందుకు అవకాశం కల్పించింది.

**న్యూఢిల్లీ**
**ఫిబ్రవరి 01, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.